క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



లింగాల: వానాకాలం పంటలకు సీఎం రేవంత్‌రెడ్డి రైతుభరోసా నిధులు విడుదల చేయడాన్ని హర్షిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఏకలవ్య విగ్రహం ఎదుట రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మెడికల్ కిట్ల పంపిణీ



కల్వకుర్తి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 9,10,13,14,15,20,21,22 వార్డులలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సమకూర్చిన మెడికల్ కిట్లను బుధవారం గర్భిణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, సూర్యప్రకాష్‌రావు, బావండ్ల మధు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉప్పల వెంకటేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారికి మేలు చేసే విధంగా కిట్లు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సైదులు గౌడ్, బోజిరెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

పౌరహక్కుల నేతలను విడుదల చేయాలి

మన్ననూర్: ఇథనాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న రైతుల మనోగతాన్ని తెలుసుకునేందుకు వెళ్తున్న పౌరహక్కుల సంఘం నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు బేషరతుగా విడుదల చేయాలని ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జోగుళాంబ జిల్లా ధన్వాడ మండలం రాజోళిలో ప్రాణాంతకమైన విష వాయువును వెదజల్లే ఇథనాయిల్ ఫ్యాక్టరీని రైతులు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిజనిర్ధారణ కోసం వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణ, సుభాష్, జక్కబాలయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ముద్దునూరి లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్ ఎడ్ల అంజయ్య, తెలంగాణ నిర్వాసితుల వ్యతిరేక వేదిక నాయకుడు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల వితరణ

కందనూలు: నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీపురం గ్రామంలోని శ్రీ రంగనాయకస్వామి దేవాలయంలో పన్నెండు వేలు విలువ చేసే సిమెంట్ బెంచీలను వితరణ చేసినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రాధారెడ్డి తెలిపారు. లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

తాడూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ కార్యవర్గ సభ్యులు భరత్ అన్నారు. బుధవారం మండలంలోని అంతారం గ్రామంలో సీపీఐ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, వెంకటయ్య, అర్జున్ పాల్గొన్నారు.

ఘనంగా బొంద్రాయి పండుగ



కొల్లాపూర్ రూరల్: మండలంలోని లచ్చనాయక్ తండాలో బొంద్రాయి పండుగ ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మేరియమ్మ యాడి పూజ, సద్గురు సంతు సేవాలాల్ మహబోగ్ మహోత్సవం నిర్వహించారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: బీజేపీ కొల్లాపూర్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. పట్టణంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదురుగా ఏర్పాటు చేసిన బీజేపీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు ప్రారంభించారు. అనంతరం కొల్లాపూర్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కేతూరి నారాయణను ఇదివరకే నియమించారు. మండల ఉపాధ్యక్షులుగా యాదమ్మ, లక్ష్మీ, ప్రధాన కార్యదర్శులుగా అనుకలి రాజశేఖర్, ఓరె శేఖర్, కోశాధికారిగా శివకుమార్‌యాదవ్, కార్యదర్శులుగా సాలాకర్‌యాదవ్, నర్సింహ్మా, రమేష్‌లను నియమించారు. కార్యక్రమంలో సందు రమేష్, శేఖర్‌గౌడ్, సాయికృష్ణగౌడ్, కద్దాల కృష్ణ, కాశీపురం మహేష్, జగపతిరావ్ ఉన్నారు.

విత్తనాల ఎర.. మోసపోకు జర!

- నకిలీ విత్తనాలు, పురుగు మందులతో జాగ్రత్త
- గుర్తింపు పొందిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి
- అప్రమత్తంగా ఉండకపోతే మోసపోక తప్పదు
- రైతులకు వ్యవసాయాధికారుల సూచన



సిర్సవాడలో విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన వ్యవసాయ అధికారులు, ఎస్‌ఐ

తాడూరు: వానాకాలం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే రైతులు ముందస్తుగా విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్లో గుర్తింపు లేని విత్తనాలు పుట్టగొడుగుల్లా వస్తున్న తరుణంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే వాడాలని, నకిలీలను అరికట్టేందుకు విత్తన ప్యాకెట్లపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం పొందుపర్చిన వివరాలను సరిచూసుకొని కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.

అధికారుల సూచనలు..ఎంతో మేలు

ఖరీఫ్ సాగుకు రైతులు కోటి ఆశలతో సిద్ధమవుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పనిముట్లు సమకూర్చుకోవాల్సిన కీలక సమయం ఇది. మార్కెట్‌లో విత్తనాలు, పురుగు మందుల ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలతో ఆయా కంపెనీలు రైతులను ఊరిస్తున్నాయి. విత్తనం ఎంపికలో నకిలీది అయితే విత్తనం మొలకెత్తకపోవడం, ఎరువులు నాణ్యత లేకపోయినా రైతుకు అప్పులు మిగులుతాయి. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవడం ఉత్తమం. ఇప్పటికే గ్రామాల్లో పలు రకాల కంపెనీలు వారు విత్తనాలు, పురుగు మందుల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రైవేట్ కంపెనీల ప్రకటనలు, ప్రచార ఆర్భాటాలతో రైతులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆయా గ్రామాలకు సంబంధించిన క్లస్టర్లలో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉంటున్నారు. వారిని సంప్రదించి సూచనాలు, సలహాలను తీసుకోవచ్చు.



ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ, ఏఓ

మండలంలో పంట సాగు ఇలా..

మొక్కజొన్న, పత్తి, వరి, వేరుశనగ, జొన్న, ఆముదం ఎక్కువ మొత్తంలో సాగుచేసే అవకాశాలున్నాయి. మండలంలోని 24 పంచాయతీల పరిధిలో 46 వేల ఎకరాల సాగు భూమి ఉంది. అందులో సుమారుగా 11వేల 650 ఎకరాల్లో పత్తి, 16,457 వేల ఎకరాల వరకు మొక్కజొన్న, 8,995 ఎకరాల్లో వరి, 1,211 ఎకరాల వరకు వేరుశనగ, 70 ఎకరాలు మినుములు, 81 ఎకరాలు జొన్న, 17 ఎకరాలు ఆముదం పంట సాగు చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

రశీదులు తీసుకోవాలి

రైతులు గుర్తింపు పొందిన దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి. కొనుగోలు చేసిన వాటికి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలి. అధిక ధరలకు నకిలీ విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేసి మోసపోవద్దు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు..

వానాకాలం సమీపిస్తుండడంతో రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. అటువంటి వారి లైసెన్స్ రద్దుచేసి షాపులను సీజ్ చేస్తాం. ప్రభుత్వ గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని, విత్తన పాకెట్లు, పురుగుమందు డబ్బాలపై తయారీ, గడువు తేదీ తప్పనిసరిగా ఉండాలి. కాలం చెల్లిన విత్తనాలు, మందులను అమ్మితే చర్యలు తీసుకుంటాం.

– సందీప్‌కుమార్‌రెడ్డి, ఏఓ

నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణం

- ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి భూమిపూజ



ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్/బిజినేపల్లి: ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకోవాలని ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లట్టుపల్లి గ్రామ సమీప తండాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే బుధవారం భూమిపూజ చేశారు. మండలంలోని లట్టుపల్లి, చిన్నపీరుతండా, బిజినేపల్లి తండా, బోయాపూర్, డాకుతండా, రావుల చెరువు తండాల్లో ఇళ్లకు భూమి పూజ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.

ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

చారకొండ: మండల కేంద్రంలో, బొమ్మల గుడిసెలు గ్రామంలో హౌసింగ్ ఏఈ సురేష్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేష్, మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్, మండల అధ్యక్షులు బాల్‌రాం గౌడ్, పంచాయతీ కార్యదర్శి గణేష్, తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు

వెల్దండ: ఇళ్లు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు చౌదర్‌పల్లి, రాఘయపల్లిల్లో హౌసింగ్ అధికారు లు ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ వేసి భూమిపూజ చేశారు.

తాడూరు: మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. పేదల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన మంత్రి జూపల్లి

పెద్దకొత్తపల్లి: పెద్దకొత్తపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండునర్సింహను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హైదరాబాద్‌లో తన ఛాంబర్‌లో బుధవారం శాలువా, పూలబొకేతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు మార్కెట్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి సమస్యలను పరిష్కరించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడు, మాజీ సర్పంచ్ చిన్నయ్య, శివ, రాజేశ్వర్ రావులు పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

విద్యారంగానికి ప్రభుత్వం ప్రాధాన్యం



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట: రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. బుధవారం అచ్చంపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు, సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. ప్రజా పాలనలో భాగంగా తెలంగాణలోని అన్ని నియోజకవర్గాలలో ఇంటిగ్రేట్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తోందన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని, వారి ఉన్నత శిఖరాలకు చేర్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు



మన్ననూర్: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే దళిత జాతి ముద్దు బిడ్డ గుడిసెల వివేక్ వెంకటస్వామిని నల్లమలకు చెందిన ఎన్ఎస్‌యూఐ నాయకులు యశ్వంత్, కార్తీక్‌లు బుధవారం శాసన సభ ప్రాంగణంలోని మంత్రి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు ఆశాజనకంగా కల్పించాలని కోరినట్లు తెలిపారు.

ప్రైవేట్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు

పెద్దకొత్తపల్లి: జొన్నలబొగుడ గ్రామంలో ప్రైవేటు పాఠశాలలకు చెందిన బస్సుల్లో విద్యార్థులను తరలించకుండా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాము విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందని తెలిపారు. 30 మంది విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జొన్నలబొగుడలో ప్రైవేటు పాఠశాల బస్‌లను అడ్డుకున్న గ్రామస్తులు

దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న ఆర్డీఓ మాధవి

లింగాల: భూ భారతిలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని అచ్చంపేట ఆర్డీఓ మాధవి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన భూ భారతి గ్రామసభలో ఆర్డీఓ మాట్లాడారు. మండలంలో భూ భారతి గ్రామ సభలు ముగిసినప్పటికి ఈ నెల 20 వరకు భూ సమస్యలపై తహసీల్దార్‌కు వినతిపత్రాలు ఇవ్వవచ్చని ఆమె రైతులకు సూచించారు. సాధ్యమైనంత వరకు భూ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఆమె సూచించారు. మండలంలోని సూరాపూర్, మగ్దూంపూర్‌లలో భూ భారతి గ్రామ సభలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో మొత్తం 286 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో తహసీల్దార్ పాండునాయక్, డిప్యూటీ తహసీల్దార్ క్రిష్టాజీ, ఆర్ఐ అనిల్‌కుమార్, సర్వేయర్ రాంబాబు, ఎంఆర్ఐ తిర్పతమ్మ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో 1421 దరఖాస్తులు

పెద్దకొత్తపల్లి: రెవెన్యూ సదస్సుల్లో 25 గ్రామ పంచాయతీలలో 1421 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెదలిపారు. మండలంలో రెండు టీంలుగా ఏర్పడి నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన లభించిందని ఆయన తెలిపారు. కల్వకోలులో సదస్సులో 93 దరఖాస్తులు, పెద్దకారుపాముల్లో 52 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుల్లో డీటీ రమేష్‌నాయక్, ఆర్ఐ శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించాలి



పెద్దకొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యతగా అందించాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. కల్వకోలు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించే బాధ్యత ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ మహిళలపై ఉందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లేశ్వరంలో పల్లె దవాఖానా పరిశీలన

పెంట్లవెల్లి: మండలంలోని మల్లేశ్వరం గ్రామంలో పల్లె దవాఖానాను ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో కలిసి మండల వైద్యాధికారి విజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మల్లేశ్వరం గ్రామంలోని పరిసర ప్రాంతాలను, స్థితిగతులను పరిశీలించి ఆస్పత్రిలో స్టాక్ రికార్డు, హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుంచి మల్లేశ్వరం పల్లె దవాఖానలో వైద్య సిబ్బంది ఉండడం లేదని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పరిశీలించినట్లు ఆయన తెలిపారు. విధుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించొద్దని, ప్రతిరోజు కచ్చితంగా సిబ్బంది ఉండాలని ఆయన స్టాఫ్‌ను హెచ్చరించారు. కార్యక్రమంలో డీహెచ్ఓ సంపూర్ణమ్మ, సూపర్‌వైజర్ వెంకటమ్మ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



మల్లేశ్వరంలో పల్లె దవాఖానాను పరిశీలిస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

కొల్లాపూర్: కొల్లాపూర్ మండలం సింగోటం జెడ్పీహెచ్‌ఎస్‌లో 1998–99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన గురువు రాంచంద్రారెడ్డిని ఘనంగా సత్కరించి, పాదాభివందనం చేశారు. పలువురు ఉపాధ్యాయులు మరణించడంతో వారికి నివాళులర్పించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత పూర్వ మిత్రులంతా సమావేశం కావడం ఆనందంగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం



కల్వకుర్తి రూరల్: మండలంలోని తోటపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. ఉపాధ్యాయులు గ్రామంలోని విద్యార్థులు అందరిని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభిస్తుందని ఎంఈఓ చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విష్ణుమూర్తి, ఉపాధ్యాయులు రామలింగం, రాజేందర్, పద్మ, సమీనా పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులకు అంగన్‌వాడీ వర్కర్ సుచిత్ర అక్షరాలను దిద్దించారు.

వనమహోత్సవానికి మొక్కలు సిద్ధం

చారకొండ: త్వరలో వనమహోత్సవం కార్యక్రమానికి నర్సరీలో మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో, పరిధిలోని మర్రిపల్లిలో బుధవారం నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో మొక్కలను సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమానికి మొక్కలను అందించేవిధంగా పంచాయతీ కార్యదర్శులు, నర్సరీ నిర్వాహకులు సిద్ధం చేయాలని సూచించారు. వారి వెంట ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గణేష్, తదితరులు ఉన్నారు.



చారకొండలో నర్సరీలో మొక్కలు పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఇసాక్‌హుస్సేన్

వంద మొక్కలు నాటిన విద్యార్థులు



తిమ్మాజిపేట: తిమ్మాజిపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఒకే రోజు వంద మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి అధికారులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటారు. మారేపల్లి పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మొక్కలు నాటినట్లు ఎంఈఓ సత్యనారాయణశెట్టి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: మండలంలోని కారుకొండ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఒక్కొక్కరు మొక్కను నాటారు. తమ విద్యాభ్యాసానికి గుర్తుగా, పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు గుర్తుగా మొక్కలు నాటించినట్లు పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ తెలిపారు.

కల్వకుర్తి రూరల్: మండలంలోని ఎల్లికల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలను విద్యార్థులు, ఉపాధ్యాయులు నాటారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జమీల్ అహ్మద్ మొక్కల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

అభ్యసన నైపుణ్యాలు నమోదు చేయాలి

బిజినేపల్లి: ఉపాధ్యాయులు తమ టీచింగ్ డైరీలో రోజువారిగా విద్యార్థులలో తీసుకురావాల్సిన అభ్యసన నైపుణ్యాలను నమోదు చేయాలని అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎండీ షర్ఫొద్దీన్ సూచించారు. బుధవారం మండలంలోని ఖానాపూర్ ప్రాథమిక పాఠశాల, పాలెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలల ను పరిశీలించారు. ఖానాపూర్ పాఠశాల హెచ్‌ఎం రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెంచులకు వైద్య పరీక్షలు



మన్ననూర్: నల్లమల అటవి లోతట్టు ప్రాంతం ఈర్లపెంటలో నేషనల్ హెల్త్ మిషన్ ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. పెంటతో పాటు సమీపంలోని చెంచులను ఒక్కొక్కరి చొప్పున సుమారు 85 మందికి వైద్య పరీక్షలు చేశారు. జ్వరం, దగ్గు, చర్మం పగుళ్లు, చర్మ వ్యాధులు, వళ్లు, కీళ్ల నొప్పులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. పెంటలోని చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అభిలాష్, కల్యాణ్‌సాగర్, ప్రోగ్రామ్ మేనేజర్ సేవ్యానాయక్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలి

కందనూలు: ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారుబాబు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రైవేటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడా రు. సమావేశంలో ప్రసాద్, శివ, మల్లేష్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

వెల్దండ: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎంఈఓ చంద్రుడుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడారు. ఆంజనేయులు, సాయిచరణ్, భరత్, విశాల్ ఉన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

తిమ్మాజిపేట: మండలంలోని గొరిటలో పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కల్గించి వాయిస్ రికార్డును సామాజిక మాధ్యమంలో పెట్టిన వ్యక్తిపై కేసు నమోదైనట్లు ఏఎస్ఐ ప్రిసిల్లా తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. గొరిట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా నుంచి తొలగించిన వారి పేర్లు కావాలని అదే గ్రామానికి చెందిన మిద్దె రవి 16న పంచాయతీ కార్యదర్శితో గొడవకు దిగాడు. తన వద్ద ఎలాంటి జాబితా లేదని రీ వెరిఫికేషన్ చేస్తున్నారని ఎంత చెప్పినా వినకుండా సదరు వ్యక్తి తరుచు తన విధులకు ఆటంకం కల్గించారని కార్యదర్శి ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

లింగాల: మండలంలోని మానాజీపేటకు చెందిన ఓ మహిళతో అదే గ్రామానికి చెందిన బిజ్జు కుర్మయ్య అసభ్యంగా ప్రవర్తించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడు తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కుర్మయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మరో సంఘటనలో జీల్గుపల్లి గ్రామానికి చెందిన పొట్లపల్లి అరుణ తన ఇంటి పాత గోడను కూల్చి వేస్తుండగా అదే గ్రామానికి చెందిన సురేష్‌రావు, అతని భార్య ప్రేమలత ఇద్దరు కలిసి మహిళను బూతులు తిడుతూ రాయితో దాడికి పాల్పడ్డారని ఎస్ఐ తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కోడేరు ఎస్‌ఐగా జగదీశ్వర్

కోడేరు: కోడేరు ఎస్ఐగా జగదీశ్వర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ గోకారి జోగుళాంబ గద్వాల జిల్లా రాజోళికి బదిలీపై వెళ్లారు. శాంతి భద్రతలపై ప్రజ లు సహకరించాలని ఎస్ఐ జగదీశ్వర్ కోరారు.

వేలం ద్వారా రూ.5 లక్షల ఆదాయం

అచ్చంపేట రూరల్: అచ్చంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు బుధవారం నాగర్‌కర్నూల్ డీపీఈఓ గాయత్రిదేవి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వివిధ సందర్భాలలో పట్టుబడిన 25 వాహనాలకు వేలం నిర్వహించగా 22 వాహనాలను విక్రయించినట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య తెలిపారు. ప్రభుత్వ నిర్ణయించిన ధర రూ. 3.14.190 లక్షలు కాగా, వేలం ద్వారా రూ. 5.11.530 లక్షల ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు. వేలం ద్వారా వచ్చిన డబ్బును ప్రభుత్వ ఖజానాలో జమచేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

తాడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జ్ఞానవికాస భారతి ఆధ్వర్యంలో చేయూత ఇవ్వనున్నట్లు వికాస భారతి అధ్యక్షులు సంజీవయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అంతారం ప్రాథమికోన్నత పాఠశాలలో 28వ వార్షికోత్సవం సందర్భంగా బడిబాట కార్యక్రమంలో విద్యార్థులకు ప్రతిభ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో వికాస భారతి నాయకులు బాలస్వామి, వెంకటయ్య, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

క్వాలిఫైడ్ టీచర్లను నియమించాలి

కొల్లాపూర్ రూరల్: ప్రైవేటు పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లను నియామకం చేసుకోవాలని మండల విద్యాధికారి ఇమ్మానుయేలు పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించారు. మండలంలోని ఎల్లూరులోని అక్షర పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్లు ఉండాలన్నారు. లేని యెడల తగు చర్యలు తీసుకుంటామన్నారు.